

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి






మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 1 జూన్ 2024 పేజీలు 8


## పదవి విరమణ సర్వసాధారణం

వృత్తిగా కాకుండా సేవా భావంతో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. అదనపు కలెక్టర్ రమేష్ పదవి విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో

–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



వివరాలు 8లో

## పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు

ఎరువులు, జిల్లాలో అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు


జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



వివరాలు 5లో

## మంత్రిని కలిసిన బొల్లారం కాంగ్రెస్ నాయకులు

ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



వివరాలు 4లో

# ఎన్నికల నియమావళి లోబడి...
# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల జూన్ 2 న ఉన్నందున శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున సిబ్బంది విధులకు తుచ తప్పకుండా హాజరుకావాలని , తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించి అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు.





తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. స్టేజి ఏర్పాటు , లైటింగ్ ,మైకు ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ ఉపన్యాసాలు లేవని చెప్పారు. ఈ కార్యక్రమం డిఆర్ఓ పద్మ శ్రీ, ఏవో యునాస్ , మెదక్ ఆర్డిఓ రమాదేవి, మెదక్ తాహాసిల్దార్ శ్రీనివాస్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మెదక్ కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 8:55 నిమిషాలకు అమర వీరుల స్మారక స్థూపనికి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయము లో తెలంగాణ అమర వీరులకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధికారులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పిస్తారు. ఉదయం 9 గంటలకు జాతీయ పతాకవిష్కరణ 9 :1 గౌరవ వందనం స్వీకరణ లాంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఎ) యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ. చెన్నూరి రూపేష్



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (జూన్ 1వ తేది నుండి 30 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సూర్య

శనివారం

1 జూన్ 2024

# నిద్రలేమికి 'గుడాకేశ' ధ్యానమే మందు

**● డీ-టాక్స్-వర్క్‌షాప్ ● 24గంటలు సెల్ చూడకుండా ఉండటంపై ఛాలెంజ్...!**

**● జీవితం ప్రశాంతంగా ఉండాలంటే ధ్యానం సరైన మార్గం ● ఆధ్యాత్మిక గురువు ప్రబోధ్ అచ్యుత మునిపట్ల**

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్‌: నిద్రలేమికి మంచి మందుగా గుడాకేశ ధ్యానాన్ని వర్క్‌షాప్‌గా పరిచయం చేస్తున్నారు ఆధ్యాత్మిక గురువు ప్రబోధ్ అచ్యుత మునిపట్ల.ఈ వర్క్‌షాప్‌నుడా. జయశ్రీ,సుజాత, సుమంత్, శివ,క్రిష్ణవేణి,పవన్‌లు సమన్వయం చేసారు.వెస్ట్ మారేడ్ పల్లి సికింద్రాబాద్‌లో రాధాస్వామి ఆశ్రమంలో 'డొపామైన్ డిటాక్స్' 7రోజుల వర్క్‌షాప్ నిర్వహి స్తున్నారు. 'గుడాకా' అంటే నిద్ర, 'ఈశ' అంటే జయించడం.కరోనా కు ముందు 5లేదా 10మందితో ప్రారంభమైన ఈ వర్క్‌షాప్‌లు నేడు వేలమందికి చేరుకుం ది.గుడాకేశ అంటే నిద్రను జయించడం.ప్రబోధ్ అచ్యుత మాటల్లోనే ఈ ధ్యానవి శేషాలు ఇలా ఉన్నాయి.. డీ-టాక్స్-వర్క్‌షాప్...డోకమైన్ హార్మోన్-ఆనందానికి సంబంధించిన హార్మోన్ .మనలోని అంతర్గ చైతన్యం కోసం..ఈ ధ్యానం ఉపయోగపడుతుంది.24గంటలు తమతో తామే ఉండటం. 24గం.లు కళ్ళు మూసుకుని ఉండటం. స్టుడెంట్స్‌కు కాన్‌సంట్రేషన్, ఇచ్ఛాశక్తి, సంకల్పశక్తి పెరుగుతుంది.అనుకున్నదాన్ని అనుకున్నట్లుగా టైంటేబుల్‌ప్రకారం చేసే లా ధ్యానం ఉపయోగపడ్తుంది.ఏపనిచేసినా పనిలో నిమగ్నమవడానికి ధ్యానం చేయడం వల్ల సాధ్యం. వలీంటీర్ల సహకారం ఉంటుంది. ఈ వర్క్‌షాప్ వల్ల. బాక్స్‌లో ధ్యానం...వారం రోజుల అడ్వాన్స్ వర్క్‌షాప్. ఫ్రీగా .ఉంటుంది.మినిమం రూ.100 ...వర్క్‌షాప్ ఎవరికి తోచింది వారు ఇచ్చేలా .డొనేషన్‌బేస్డ్‌గా పెట్టాం..నిద్రసమస్య ..నిద్రలేమి ..8గంటలు నిద్రపోవాలి అంటారు డాక్టర్లు. కానీ 6 గంటలకు కూడా నిద్రపోవడం లేదు.నిద్రసరిగా లేకుంటే పనితీరు బాగుంటుందా? ఉండదు. అన్ని ఏజ్ గ్రూప్స్..సెల్‌ఫోన్ చూడకుండా 24గంటలు ఉండగలరా? అనే ఛాలెంజ్‌కు స్పందించి ఈ వర్క్‌షాప్‌కు 300మంది వచ్చారు.ఆన్‌లైన్, వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా వర్క్‌షాప్ వివరాలు తెలిపాం.ఆలోచనలు లేకుండా ఎలా కూర్చోవాలో నేర్చుకుంటారు.ఆలోనలు వస్తుంటాయి. నిద్ర..డీప్ ధ్యానం...కాంతి ధ్యానం..శక్తి గురించి ధ్యానం గురించి తెలుస్తుంది..ఆనందం స్థితి.బ్రహ్మానంద స్థితి..మొత్తం 5 దశలు ఉంటాయి.-అన్నారు ప్రబోధ్ అచ్యుత. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే.... ఉన్న లెవల్ నుండి నెక్ట్స్ లెవల్‌కి ఎదుగుతూ ఉండాలి.ధ్యానం లో శిక్షణ ఉంటుంది. పైకి వెళ్ళడం కష్టం.కిందికి రావడం సులువే .అన్నిపనులు ఆనందంగా చేసుకోవడం సాధ్యమవుతుంది ధ్యానం వల్ల. పుస్తకాలు చదవడం.మోక్షం సాధించడం ఉత్తమమైనదని పుస్తకాల్లో ఉంది.స్థితప్రజ్ఞత, బాలెన్స్‌గా ఉండటం భయం కోపం బాధలను జయించాలి.దీన్ని అనుభవంలోకి తీసుకురావడం ధ్యానం వల్ల సాధ్యమయింది.నాన్నగారు పూజ చేసేవారు. ప్రతిరోజు. అది చూసి అప్పుడప్పుడు నేనూ పూజ చేసేవాడ్ని. ధ్యానం చేసిన వారు కలిసారు. మ్యాగ్జైన్స్ చదివాను అల్లూరి సీతారామరాజు స్పిర్చువల్ లైబ్రరీ లో పుస్తకం చదివాను ధ్యానం వల్ల దివ్యచక్షవు శివుడిలా మూడో కన్ను ఉంటుందని అది ధ్యానం వల్ల వస్తుందని తెలిసి అటువైపుగా వెళ్ళాను.మోక్షం ముక్తి సాధించడం అత్యున్నతమైనది.కంగారు పడకుండా బ్యాలెన్స్ ఉండటం భయం ,కోపం ,బాధను జయించడం ప్రాక్టీస్ చేసేందుకు ధ్యానం చేయడం జరిగింది.పెరిగిన వాతావరణం నాన్నగారి పూజ హెల్ప్ అయ్యింది. కూకట్‌పల్లి 3 వ ఫేజ్..టెంపుల్లో ఈ లైబ్రరీ ఉంది.ధ్యానం వల్ల ఫలితాలువచ్చాయి. ధ్యానంచేసే ఫ్రెండ్స్ తో కలసి కదిలాను. ..ఉస్మానియాయూనివర్సిటీ ఎమ్మెస్సీ, కాకతీయ నుండి బీసీఏ,,చదివాను,40మంది గురువులను కలిసాను.కులదైవం రాములు వారు..ఆత్మయానం(.పీటర్ రిచేల్ రచన) .సోల్స్..జర్నీ ఇంగ్లీషులో ఈ పుస్తకం పేరు. ఆలోచన రహిత స్థితి అందరూ పొందాలి..ఆలోచన రహిత స్థితి గ్యారెంటీ..ఆధ్యాత్మికంగా అందరూ పొందాల్సింది 4 సంవత్సరాల తర్వాత ఈ స్థితి సాధించాను. ఏ గురువులు వద్ద ఈ పద్దతులు లేవు.. బాగా రీసెర్చ్ చేసాను. కోపాలు,భయాలు దుఃఖాలు లేకుండా ,సదానంద స్థితి,నీవెవరో తెలుసుకోవడం..ఎప్పుడూ ఆనందంగా ఉండే స్థితి, బ్రహ్మానంద స్థితి..అందరిలో భగవంతుణ్ని చూడటం.. మెడిటేషన్ చేయడం సచ్చిదానంద స్వరూపమే నువ్వే..లోపలికి వెళ్ళినప్పుడు..వర్క్‌షాప్‌కు అటెండ్ అవుతూ ఉంటే ఆత్మ అంటే తెలుస్తుంది.అది లోపల వుంటుంది.బైటికి కన్పించదు.జూమ్ ద్వారా అన్ని ప్రోగ్రామ్స్ 90శాతం ఇంటినుండే పొందవచ్చు. సాఫ్ట్‌వేర్ జాబ్ చేసిన తరువాత ప్రపంచానికి మన తరఫున ఏదో చేయాలనే సేవాభావంతో ఈ మార్గం వైపు రావడం జరిగింది. వాట్సాప్ ,యూట్యూబ్ ఛానల్ ఏకత్వ తెలుగు, హిందీ , ఇంగ్లీష్,కన్నడ 4 చానల్స్ ఉన్నాయి.పత్రిజీ కాకుండా 40గురువులను దేవీ భాగవతం త్రిపుర రహస్య...నుండి ఎక్కువ తీసుకున్నాం. వేదసారాంశం



వేదమహా వాక్యాలు 4 ఉన్నాయి...అవే .వేదసారాంశం వేద మహావాక్యాల సారాంశంపైనే ఈ వర్క్‌షాప్ ఆధారపడి వుంటుంది. ప్రభుత్వాలు కూడా సహకరించాలి.దేశం బాగుండాలంటే మనిషి క్యారెక్టర్ ప్రధానం మతం పై కాకుండా నిజమైన ఆనందం,.ఆధ్యాత్మికత, హిందూమతం భూమికగా, వేదాలనుండి తీసుకున్న అంశాలు.వేదాల సారాంశం జీవితంలో తీసుకురావాలి అనే అంశంపై ..మా ఆలోచన.ఆధ్యాత్మికత భరోసా ఉంటేనే ప్రశాంత జీవితం ..సాధ్యం. నిద్రలేమి, ప్రశాంతత లేని వాళ్ళు బెనిఫిట్స్‌పొందాయి. సంసారంలో నిర్వాణం మన ఫిలాసఫీ..20సంవత్సరాలు ధ్యానం కి వెళ్ళిన వాళ్ళు ..కోపం జయించలేదు. మన సంసారం,నిర్వాణం రెండింటినీ బాలెన్స్ చేయాలి.పొద్దుట పని,రాత్రిధ్యానం..నిద్రలో క్వాలిటీ పెంచడం..

**సంసారం..నిర్వాణం..'.గుడాకేశ ధ్యానం'..** గుడాకేశ ధ్యానంపై వర్క్‌షాప్‌లో శిక్షణ తీసుకుంటున్న సుజాత(మియాపూర్)ఈ విధంగా పేర్కొన్నారు....గుడాకేశ కు ముందు ధ్యానం గూర్చి పరిచయం ఉంది. పత్రిజీ బోధనలు ధ్యానం ఇంట్లో పరిచయం. హెల్త్ .స్ట్రెస్‌ను తగ్గించుకోవడం , డెసిషన్ లు కోసం ధ్యానంలోకి రావడం ,ఎక్కువ సేపు చేయడం ద్వారా ఎక్కువ ఫలితాలు వస్తాయి. దైనందిన కార్యక్రమాల వల్ల ఎక్కువ సేపు సమయం కెటాయించలేకపోతున్నాము. రాత్రి ఎక్కువ సేపు సమయం ధ్యానం చేయడం ద్వారా ఎరుక కలుగుతుంది. ఎరుక లేకపోవడము మూలానే నేరప్రవృత్తి, ఒత్తిడి కలుగుతుంది. ధ్యానస్థితి, ఆలోచనరహిత స్థితి ద్వారా కాస్మిక్ ఎనర్జీ మనలో వచ్చి నిశ్చలత, దైవం గుణాలు మనలోకి వస్తాయి. మనలోని దైవాన్ని మేల్కొల్పడం, సుగుణాలను మేల్కొల్పడం ద్వారా ధ్యానం వల్ల సాధ్యం. గుడాకేశ ధ్యానం, సజ్జన సాంగత్యం,శక్తి కలుగుతుంది. ఈ శక్తిని ఎలా ఉపయోగించుకోవాలో జ్ఞానం, ధ్యానం , మంచి స్నేహితుల పరిచయం జీవన సరళిని మారుస్తుంది.ఛాలెం జెస్‌ను ఎదుర్కొవడానికి పాజిటవ్ ఆటిట్యూడ్ వస్తుంది. ఎదుటి వాళ్ళను అర్థం చేసుకునే శక్తి అవగాహన పెరుగుతుంది. రెగ్యులర్‌గా చేయాలి. గాప్ వచ్చి ధ్యానం ఆపివేస్తే తేడా కనపిస్తుంది. ఎరుక గమనించడం ద్వారా ధ్యానంను వదిలేది లేదు. ప్రతిరోజు ధ్యానం చేయాలి. భగవాన్ బుద్ద కూడా ధ్యానం ప్రాధాన్యతను తెలిపారు. మన ధర్మం, మన సంఘం, మనం ఆనందంగా ఉంటూ సంఘం కూడా మార్గద ర్శకత్వం ఉండాలి. సాధారణంగా జూన్‌లో గుడాకేశ వర్క్‌షాప్ 40డేస్ ఉంటుంది. ఇది ఒక్కరోజులో వచ్చేది కాదు. భౌతిక జీవితంలో బాధ్యతల వల్ల కళ్ళుమూసుకుని ధ్యానం చేయలేము. ఫలితాలు వస్తాయి.ధ్యానం చేయాలి. వర్క్‌షాప్‌లో100మందికి పైగా ధ్యానం చేయడం ద్వారా శక్తితరంగాలు వస్తాయి. ఒక్క అగ ర్‌బత్తి కంటే ఎక్కువఅటరబత్తీలు వెలిగించడం ద్వారా పరిమళం పెరుగుతుంది.సామూహిక ధ్యానం వల్ల మేలు కలుగుతుంది. అన్ని వయసుల వాళ్ళుధ్యానం అవసరం.స్టుడెంట్స్‌కు అవస రం.మేరేజెస్ అయిన వారుకూడా అవగాహన పెరుగుతుంది. పెద్దవారికి కూడా భౌతిక జీవితం లో తీరికలేని తనంలో వృధా అయింది.లోపలి దైవత్వాన్ని తెలుసుకోవడానికి ధ్యానం అవసరం. వర్క్‌షాప్ ద్వారా ప్రశాంత స్థితికి చేరుతు తారు. తమ లైఫ్‌లో జీవితాన్ని మంచిగా మార్గనిర్దేశం చేయగలరు. భౌతిక జీవి తం వేరు ఆధ్యాత్మిక జీవితం వేరు అంటారు.కానీ ఒకదానికి కొకటి సంబంధం ఉంటుంది. ధ్యానం మూలాన చక్కటి ప్రశాంత స్థితి ఏర్పడుతుంది.చౌరస్తా కూడ లిలో ఎటువెళ్ళాలో సందిగ్ధ స్థితి ఉంటుంది. ఆలోచనలు ఏది సరైన ఆలోచన ఏది సరికాని ఆలోచన సతమతమవుతాం. ధ్యానం ద్వారా చక్కటి నిర్ణయాలు, ఆలోచనలు లోకి వెళ్తాము. భౌతిక జీవితం వేరు ఆధ్యాత్మిక జీవితం వేరు కాదు. రెండు ఒకదానిపై ఒకటి ఆధారపడి వుంటుంది. అర్థం చేసుకునే స్థితి వస్తుంది. దానివల్ల ప్రతిదాన్ని అర్థం చేసుకుంటాం.భౌతిక జీవితం అద్భుతంగా ఉంటుంది ఆధ్యాత్మిక జీవితం వల్ల.

# స్పార్క్ గేమింగ్ జోన్‌ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా,మేజర్ న్యూస్.. కాప్రా డివిజన్ పరిధిలోని నేతానగర్లో హై టెన్షన్ రోడ్ లో నూతంగా ఏర్పాటు చేసిన స్పార్క్ గేమింగ్ జోన్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తేలికపాటి నుండి మితమైన మాంద్యం , ఒత్తిడి లేదా ఆందోళనతో బాధపడుతున్న యువకులకు సహాయం చేయడానికి ఈ గేమ్స్ ఉపయోగపడుతాయి అని ఆయన అన్నారు.స్పార్క్ గేమింగ్ జోన్ నీ ఏర్పాటు చేసిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నవీన్ గౌడ్ ,గంధం నాగేశ్వర్ రావు , ఇంద్రయ్య , బంక వెంకటేష్ ,కాసం మహిపాల్ రెడ్డి, మహేష్ గౌడ్, కొండల్ రెడ్డి, జంపాల్ రెడ్డి, నరేష్ ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీఓస్ కాలనీ బస్టాప్‌లో కూల్ చిల్ వాటర్ రిఫ్రజిరేటర్స్ ప్రారంభం

## సామాజిక సేవకులు గద్దె విజయ్‌నేత సేవలను కొనియాడిన వక్తలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:సామాజిక సేవకులు, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఎన్జీఓస్‌కాలనీ బస్ టెర్మినల్ లోని ఫ్రీ డ్రింకింగ్ వాటర్ షెడ్డులో కూల్ చిల్ వాటర్ రిఫ్రిజిరేటర్స్ ప్రారంభించారు. పాదాచారులు, ప్రయాణీకులు, ఆర్టీసి కార్మికులకు అన్ని వేళలా స్వచ్ఛమైన త్రాగు నీరు అందించే ఉద్దేశ్యంతో ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ వారి సహకారంతో గద్దె విజయ్‌నేత ఆద్వర్యంలో ప్రారంభించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హయత్‌నగర్ ఆర్టీసి డిపో డియం శ్రీనివాస్, జి.యం విజయ్, డిపో టు మేనేజర్ రమాదేవి, మూత్తూట్ సంస్థ ప్రతనిధి హైదరాబాద్ రీజినల్ మేనేజర్ వి. సంపత్, సిఎస్ఆర్ మేనేజర్ లక్ష్మినారాయణ, మార్కెటింగ్‌మేనేజర్ లోకేష్, కల్స్టర్ హెడ్ రాముడు, ఎన్జీఓస్‌కాలనీ మేనేజర్ మహేందర్, ఎన్జీఓస్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్‌రావు, పి.వి సత్యనారాయణ, స్వీట్ హౌజ్ సుబ్బారావు, కోటేశ్వర్‌రావులు హాజరై కూల్ చిల్ వాటర రిఫ్రిజిరేటర్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ హితం కోరుతు వేసవి కాలంలో చలి వేంద్రాల ఏర్పాటుతో పాటు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే తపనతో కూల్ చిల్ వాటర్ రిఫ్రిజిరేటర్స్ ఏర్పాటు హర్షణీయమన్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా కాలనీల వాసులకు అవగాహనా కార్యక్రమాలతో పాటు కరోనా కిట్స్ అందజేయడం, పౌష్టికాహారం పంపిణీ చేయడం లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన గద్దె విజయ్‌నేత సేవలు హర్షణీయమన్నారు. గద్దె విజయ్‌నేత స్పూర్తితో యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ సమాజ హితం కోసం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో మానసిక సంత్రప్తి ఉంటుందన్నారు. తన వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తనకు వెన్నంటిగా ఉండి ప్రోత్సహిస్తున్న వారందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు విజయ్‌నేత తెలిపారు. ఈ కార్యక్రమంలో కశ్యప్, ప్రసాద్, కిషోర్‌గౌడ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు భరోసా కల్పించాలి

## తెలంగాణా బీసీ విద్యార్థి సంఘం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి,,ఆవిర్భావ దినోత్సవం నాడు విద్యార్థి నిరుద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా కల్పించాలి అని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోట ప్రకటన చేయాల్సింది నూతన గేయాలు, చిహ్నాలు, కొత్త మద్యం సీసాల శ్రీకారం కాదనీ 2 లక్షల ఉద్యోగుల ప్రకటన చేయాలన్నారు. నూతన ప్రభుత్వ డిగ్రీ, ఇంటర్ కాలేజీలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ సొంత భవనాలు, పెరిగిన మెనుకు అనుగుణంగా మిస్ చార్జీల పెంప పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ బకాయిలు విడుదలనీ అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి గురుకులాల్లో ప్రవేశం కల్పించి, విద్యా హక్కు చట్టం, ప్రవేట్ యూనివర్సిటీలలో రిజర్వేషన్లు విద్యారంగంలో నూతన వడవడిని తీసుకొచ్చి విద్యా వ్యవస్థ పై ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వేముల రామకృష్ణ అన్నారు. విద్యార్థ నిరుద్యోగులు కొండంత ఆశతో కొత్త ప్రభుత్వాన్ని అనుకున్నారని వారి పక్షాన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని వేముల రామకృష్ణ అన్నారు లేనిపక్షంలో అదే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటి నుండి రాజ్యసభ సభ్యులు జాతీయ బిసి సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యార్థుల రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించి రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని వేముల రామకృష్ణ హెచ్చరించారు

## నేడు మల్లంపేట్ పరిధిలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత

మల్లంపేట పరిధిలోని పలు ప్రాంతాలలో నేడు మధ్యాహ్నం 2-30 గంటల నుండి 4-30 వరకు విద్యుత్ 11కేవీ మల్లంపేట్ ఫీడర్ అలాగే ఏసీ టైర్ ఫీడర్ పరిధిలో రెయిన్బోకాలనీ, బ్లాక్ డైమాండ్ కాలనీ, కె ఆర్ సి ఆర్ కాలనీలలో విద్యుత్ సరఫరాబందదని బాచుపల్లి విద్య శాఖ అధికారి ఏఈ శంతకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# అల్టిమేట్ మోటోస్టార్ విజేతలను ఎంటీవీలో వెల్లడించనున్న క్యాస్ట్రోల్...

## భారతదేశవు అల్టిమేట్ మోటోస్టార్,పిల్లరిశెట్టి సాయి రాహిల్, మొదటి రన్నరప్ జగదీష్ నాగరాజ్,




హైదరాబాద్, మేజర్ న్యూస్: క్యాస్ట్రోల్ పవర్1, వెయికాం18తో కలసి భారతదేశవు అత్యుత్తమ మోటా ర్సైక్లింగ్ ప్ర తిభ కోసం థ్రిల్లింగ్ అన్వేషణను ముగించింది. క్యాస్ట్రోల్ పవర్ 1 గ్రాండ్ ఫినాలేతో కోయం బత్తూర్లోని ఐకానిక్ కారీ మోటార్ స్పీడ్వే రేస్లో ఎంటీవీలో భారతదేశ అల్టిమేట్ మోటోస్టార్ ను అందించనుంది. ఈ ఎలక్ట్రిఫైయింగ్ ఈ వెంట్ దేశంలోని అత్యుత్తమ మోటోస్టార్స్ గాహైదరాబాద్ కు చెందిన పిల్లరిశెట్టి సాయి రాహిల్, బెంగుళూరు కు చెందిన జగదీష్ నాగరాజ్ మరియు చెన్నైకి చెందిన పద్మిని మోహన్ నాయర్ సూర్యలకు భారతదేశవు అల్టి మేట్ మోటో స్టార్స్ గా పట్టాభిషేకం చేసింది. బహుమతిగా, ఈ ముగ్గురు విజేతలు జీవితంలో ఒకే ఒక్కసారి లభించేదిగా ఐరోపాలోని ప్రతిష్టాత్మ కమైన క్యాస్ట్రోల్ హోండా ఎల్సీఆర్ మోటోజీపీ టీమ్ రేసింగ్ కేంద్రంలో ప్రత్యేక శిక్షణ పొందే అవకాశాన్ని పొందుతారు. ఆడిషన్స్, ఎంపిక, శిక్షణ మరియు విజేతలను నిర్ణయించడానికి జరిగిన ఫైనల్ రేసుల దాకా భారతదేశ అల్టి మేట్ మోటోస్టార్ పవర్-ప్యాక్డ్ జర్నీ, బైక్ ఔత్సాహికుడు కరణ్ కుంద్రా హోస్ట్ చేసిన కార్యక్రమం ఎంటీవీలో 1-గంట ప్రత్యేక ఎపిసోడ్లో జియో సినిమాలో మూడు-ఎపిసోడ్ సిరీస్ లో 2024 జూన్ 1 న రాత్ర 8:30 గంటలకు ప్రసారం కానుంది.క్యాస్ట్రోల్ పవర్ 1 వయాకామ్18 ద్వారా చేపట్టబడిన ఈ ఉత్తేజకరమైన కార్యక్రమం డిసెంబర్ 2023 లో ప్రారంభించబడింది. దేశం లోని అత్యంత ఆశాజనకమైన మోటార్సైకిల్ రేసర్లను వెలికితీయడం ప్రోత్సహించడాన్ని ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది. మొట్టమొదటిసారిగా మెట్రో హబ్ల నుండి మాత్రమే కాకుండా ద్వితీయ,తృ ఎతీయ శ్రేణి నగరాల నుండి 50,000 మంది ఔత్సాహిక రైడర్ లను ఇది ఆకర్షించింది.ఇందులో ఇంజనీర్లు, వ్యాపారవేత్తలు,మెకానిక్లు,విద్యార్థులు,తల్లుల తో సహా మహిళా రైడర్లు వంటి వివిధ నేపథ్యాల నుండి పాల్గొనేవారు ఉన్నారు. వీరంతా భారతదేశ బైకింగ్ సమాజం స్ఫూర్తి,అభిరుచిని ప్రతిబింబిం చారు. కచ్చితమైన ఎంపిక ప్రక్రియ ద్వారా చెన్నై, ముంబై, న్యూఢిల్లీ, కోల్కతాలో జరిగిన సిటీ ఆడి షన్లకు 240 మంది పోటీదారులు షార్ట్ లిస్ట్ చేయబడ్డారు. తీవ్రమైన పరిశీలన, ఉద్వేగ భరితమైన సవాళ్ల తర్వాత, భారతదేశవు అల్టిమేట్ మోటోస్టార్ టైటిల్ కోసం పోటీ పడేందుకు అల్టిమేట్ 18 ఎంపిక చేయబడింది. ఈ 18 మంది ఫైనలిస్టులు కోయంబత్తూర్లోని ఐకానిక్ కారి మోటార్ స్పీడ్వేలో భారతదేశ ప్రఖ్యాత రేసింగ్ శిక్షణ అకాడమీ ఆర్ఎసీఆర్ నుండి భారతీయ రేసింగ్ లెజెండ్ రజనీ కృాఎష్ణన్ నేతృాఎత్వంలో అధునాతన శిక్షణ పొందారు. కఠినమైన వృా ఎత్తిపరమైన శిక్షణతో, భారతదే శవు అల్టిమేట్ మోటోస్టార్ విజేతలను నిర్ణయించడానికి ఎఫ్ఎంఎస్సీఐ మార్గదర్శకత్వంలో అంతర్జాతీయ మోట రేసింగ్ ఛాంపియన్షిప్ల ప్రమాణాల ప్రకారం ఫైనల్ రివ్-అప్ రేసు నిర్వహించబడింది. కాస్ట్రోల్ ఇండియా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ , మార్కెటింగ్ హెడ్ రోహిత్ తల్వార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారతదేశ అల్టిమేట్ మోటోస్టార్ అద్భుతమైన విజయాన్ని సాధించింది. బైక్ ప్రియులకు నిపుణుల మార్గదర్శ కత్వంలో వారి నైపుణ్యాలను మెరుగుపర్చడానికి, వారి పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసే అవకాశాన్ని అందిస్తుంది. ఈ యువ రైడర్లకు వారి ప్రతిభను ప్రదర్శించడానికి వేదికను అందించడం పట్ల మేం సంతోషిస్తున్నాం. ఇప్పుడు యూరప్లోని క్యాస్ట్రాల్ హోండా ఎల్సీఆర్ మోటోజీపీ టీమ్తో శిక్షణ పొందే అద్భుతమైన అవకాశాన్ని పొందిన విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం గురించి వయాకామ్ 18 బ్రాండెడ్ కంటెంట్ హెడ్ వివేక్ మోహన్ శర్మ మాట్లాడుతూ, వయాకామ్18లో, ప్లాట్ఫామ్-అగ్నోస్టిక్ ప్రభావాన్ని పెంచే వినూత్న బ్రాండెడ్ కంటెంట్ సొల్యూషన్లను రూపొందించడానికి మేం అంకితభావంతో ఉన్నాం, టీవీ ఓటీటీ డిజిటల్లో గరిష్టంగా చేరుకోవడం వీక్షకులతో కలసిపోయేలా చూస్తాం.క్యాస్ట్రోల్ పవర్1తో మా సహకార ప్రయత్నం అద్భుతమైన -ఇండియాస్ అల్టిమేట్ మోటోస్టార్ అనే ప్రాపర్టీని సృాఎష్టించడానికి దారితీసింది. ఈ ప్రదర్శన మోటో-రేసింగ్ ప్రతిభ కోసం థ్రిల్లింగ్ వేటలో మొదటిసారి గా భారతదేశాన్ని ఒకచోట చేర్చింది. ఈ సహకారం ద్వారా, మేం భారతదేశ బైకింగ్ కమ్యూనిటీ పరాక్రమాన్ని ప్రదర్శించడమే కాకుండా పవర్-ప్యాక్డ్ బ్రాండ్ అనుభవాలను అందించడంలో వ్యూహాత్మక భాగస్వామ్యాల ప్రభావాన్ని కూడా ప్రదర్శించాం అని అన్నారు. 11 సార్లు జాతీయ ఛాంపియన్ అయిన రజినీ కృాఎష్ణన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ పోటీలో పోటీ దారులు ప్రదర్శించిన అంకితభావం, ముడి ప్రతిభ నిజంగా స్ఫూర్తిదాయకంగా ఉంది. ఈ యువ రైడర్లను మెం టార్ చేయడం, వారి ఎదుగుదలను చూడటం ఒక చక్కటి అనుభవం. భారతదేశంలో మోటార్స్పోర్ట్స్ వృాఎద్ధిని చూడాలని నేను ఎదురు చూస్తున్నాను అన్నారు.

క్యాస్ట్రోల్ హోండా ఎల్సీఆర్ మోటోజీపీ టీమ్ యజమాని, టీమ్ ప్రిన్సిపల్ లూసియో సెచినెల్లో ఇలా పేర్కొన్నారు,విజేతలను మా యూరోపియన్ కేంద్రానికి స్వాగతించడానికి మేం సంతోషిస్తున్నాం. ఈ కార్యక్రమం సరి హద్దులను అధిగమించడం, ప్రతిభను పెంపొందించడం అనే మా లక్ష్యంతో సంపూర్ణంగా సమలేఖనం చేస్తుంది. ఈ రైడర్లకు అగ్రశ్రేణి శిక్షణ, దృాఎక్పథాలను అందించడానికి మేం ఎదురుచూస్తున్నాం, ఇది వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడంలో వారికి సహాయం చేస్తుంది.

మోటర్ స్పోర్ట్స్ లో క్యాస్ట్రోల్ దీర్ఘకాల వారసత్వం, అధిక-పనితీరు గల మోటార్సైకిళ్ల కోసం రూపొందించబడిన క్యాస్ట్రోల్ పవర్ 1 లూబ్రికెంట్ల సృాఎష్టికి దారితీసింది. భారతదేశవు అల్టిమేట్ మోటోస్టార్ ప్రతిభను పెంపొందించ డానికి, గ్లోబల్ మోటార్స్పోర్ట్ రంగంలో భారతదేశ ఉనికిని పెంచడానికి క్యాస్ట్రోల్ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది.

## సూపర్స్టార్ కృష్ణ స్మారక పురస్కారాలు ప్రదానం..



ముషీరాబాద్,మేజర్న్యూస్ : సాంస్కృతిక బంధు సారపల్లి కొండలరావు ఆధ్వర్యంలో యువ కళావాహిని సంస్థ సూపర్ స్టార్ కృష్ణ 82వ జయంతిని నిర్వహించారు. సూపర్స్టార్కృష్ణ స్మారక పురస్కా రాలు ప్రదానం చేసారు. డా.పరుచూరి గోపాలకృష్ణ సినీ రచయిత, పి.సాంబశివరావు సినీదర్శకులు, ఎస్వీ సుబ్బరాజు సినీనిర్మాత, శాఖమూరి మల్లికార్జునరావు సినీనిర్మాత,రవీంద్రగోపాల సినీనిర్మాత, ఎంవీ రఘు దర్శకులు, సి.మాధవరావు సినీ రూపశిల్పి, ముప్పలనేని శివ సినీదర్శకులు-పురస్కారాలను అందుకున్నారు. జస్టిస్ కే.లక్ష్మణ్ తెలంగాణహైకోర్టు న్యాయమూర్తి,సాంస్కృతికబంధు సారిపల్లి కొండలరావు, డా.మామిడి హరిక్రిష్ణ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్,ఉమర్జిఅనురాధ, ఎస్వీరామారావు పాల్గొన్నారు. డేరింగ్ డాషింగ్ హీరో కృష్ణ డాక్యుమెంటరీని ఈ సందర్భంగా ప్రదర్శించారు. కళావాచస్పతి లంక లక్ష్మీనారాయణ అధ్యక్షులు యువకళావాహిని ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

### మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 31)ఆమనగల్ పట్టణంలోని శ్రీకాంత్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటేష్ తల్లి పుష్పలత శు క్రవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పుష్పలత భౌతిక కయంపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాల ఉంచి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులు మృతురాలి భర్త .రఘునందన్ ఎమ్మెల్యే ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మూలాధార చక్రంతో శారీరక, మానసిక ఆరోగ్యం

### - ఆధ్యాత్మిక వృద్ధిలోనూ కీలక పాత్ర

సోమాజిగూడ/మేజర్ న్యూస్: శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక వృాఎద్ధిలోనూ 'మూలాధార చక్రం' కీలక పాత్ర పోషిస్తుందని శ్రీ వర్మ ఆయుర్వేద హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గౌతమన్ కృాఎష్ణ మూర్తి తెలిపారు. మూలాధార చక్రం వెన్నెముక బేస్ వద్ద, పెరినియం, మొదటి మూడు వెన్నుపూసల ప్రాంతంలో ఉందన్నారు. మన శక్తి వ్యవస్థకు పునాదిగా దీనిని పేర్కొనవచ్చన్నారు. మూలాధార చక్రం అడ్రినల్ గ్రంథులతో సంబంధం కలిగి ఉంటుందని తెలిపారు. ఇది మన ప్రతిస్పందనను నియంత్రిస్తుందన్నారు. మొత్తం జీవశక్తిని, బలాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. ఇది ఎముకలు, కండరాలు, కీళ్లను నియంత్రిస్తుందన్నారు. మన శారీరక బలం, నిర్మాణ సమగ్రతకు దోహదం చేస్తుందని తెలిపారు. ఆరోగ్యకరమైన జీర్ణక్రియ ప్రక్రియకు మద్దతు ఇస్తుందన్నారు. మూలాధార చక్రం మన భద్రతతో ముడిపడి ఉందన్నారు. సమతుల్యతతో ఉన్నప్పుడు, జీవితంలోని సవాళ్లను ఎదుర్కోగలమన్నారు. మన సామర్థ్యంపైన మనం సురక్షితంగా, స్థిరంగా, నమ్మకంగా భావిస్తామన్నారు. భయం, ఆందోళనను నిర్వహించడంలో సహాయపడుతుందని తెలిపారు. సమతుల్య రూట్ చక్రం భావోద్వేగ స్థితిస్థాపకత, స్థిరత్వాన్ని ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ చక్రం మనల్ని ప్రస్తుత క్షణానికి కలుపుతుందని, గ్రౌన్దేడ్, ఫోకస్డా ఉండగల సామర్థ్యాన్ని పెంచుతుందని తెలిపారు. మూలాధార చక్రం మనలను భూమికి, భౌతిక ప్రపంచానికి కలుపుతుందన్నారు. ఆధ్యాత్మిక వృాఎద్ధికి, పరివర్తనకు ఈ గ్రౌండింగ్ శక్తి అవసరమన్నారు. సంతులిత మూల చక్రం ఉన్నత చక్రాల అభివృాఎద్ధి, క్రియాశీలతకు స్థిరమైన పునాదిని అందిస్తుందన్నారు. ఆధ్యాత్మిక వృాఎద్ధికి తోడ్పడుతుందన్నారు. ఇది మన కోరికలను వ్యక్తపరచడంలోనూ మన ఉద్దేశాలను వాస్తవికతలోకి తీసుకురావడంలోనూ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మూలాధార చక్రాన్ని సమతుల్యం చేయడానికి రోజువారీ దినచర్య పాటించాలన్నారు. ఉదయం దినచర్యలో రూట్ చక్రంపై దృా ఎష్టి సారించే గ్రౌండింగ్ ధ్యానం లేదా యోగా సెషన్తో రోజును ప్రారంభించాలన్నారు. బయట నడవడానికి, ప్రకృాఎతితో కనెక్ట్ అవ్వడానికి ప్రయత్నం చేయాలన్నారు. సాయంత్రం దినచర్యలో భూమికి మీ కనెక్షన్ని బలోపేతం చేయడానికి చిన్న ధ్యానం లేదా విజువలైజేషన్లో పాల్గొనాలన్నారు. ఈ చక్రాన్ని అర్థం చేసుకోవడం, పెంపొందించడం ద్వారా మనం ఎక్కువ ఆరోగ్యం, ఆధ్యాత్మిక వృాఎద్ధిని సాధించవచ్చన్నారు. గ్రౌండింగ్ అభ్యాసాలు, యోగా ఇతర పద్ధతులను దినచర్యలో చేర్చడం వల్ల సమతుల్య, బలమైన రూట్ చక్రాన్ని నిర్వహించడానికి అవకాశం ఉంటుందన్నారు.

## ప్రైవేటు కాలేజీల్లో షురూ అయిన ఫీజుల బాదుడు

▶▶ ఫీజుల మాటున యథేచ్ఛగా దోపిడి ▶▶ ప్రతి సంవత్సరం 25-40 శాతం పెంపు ▶▶ కనీస వసతులు లేక విద్యార్థుల అవస్థలు-పట్టించుకోని యాజమాన్యం ▶▶ జాతీయ బంజారా మిషన్ ఉపాధ్యక్షులు సేవాలాల్ బావూజీ



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :హైదరాబాద్ నగరంలోని ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో ఫీజుల బాదుడు రోజు రోజుకి పెరుగుతుంది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుండడంతో తల్లితండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేసేందుకు కాలేజీలు సిద్ధమయ్యాయి. జూన్ 1న ఇంటర్ తరగతులు కానుండడంతో పలు కాలేజీల యా- జమాన్యాలు ట్యూషన్ ఫీజు, ఇతర ఫీజుల పేరుట ఇప్పటికే దోపిడీ ప్రారంభించాయి. నగరంలోని టాప్ ఇంజనీరింగ్ కాలేజీలు ఫీజులను మించి ఇంటర్మీడియట్ ఫీజులు ఉన్నాయి అంటే ప్రైవేటు జూనియర్ కాలేజీల దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు ఇష్టరాజ్యాంగ ఫీజులు వసూళ్లు హైదరాబాద్ మేడ్చల్ లో 350 కి పైగా కార్పొరేట్ ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. వాటిలో ఫైర్ సేఫ్టీ కనీస వసతులు లేని కాలేజీలు అధికంగా ఉన్నాయి. అయినప్పటికీ తమ కాలేజీలలో బెస్ట్ క్వాలిటీ ఉందని ప్రకటనలిస్తు ప్రతి ఏడాది 20 నుంచి 40 శాతం ఫీజులు పెంచుతున్నరు. ప్రారంభానికి ముందే 30 నుంచి 50 శాతం డబ్బులు చెల్లించాలని హుకుం జారీ చేస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలకి పాల్పడుతున్న ప్రైవేటు కాలేజీలపైన ప్రభుత్వం దృాఎష్టి పెట్టి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా చూడాలని నేషనల్ బంజారా మిషన్ ఇండియా ఉపాధ్యక్షులు సేవాలాల్ బావూజీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఛానల్స్ పై ఫిర్యాదు



సోమాజిగూడ /మేజర్ న్యూస్:మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై దుష్ప్రచారం చేస్తూ, ప్రసారం చేస్తున్నారంటూ, వార్త ఛానల్స్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఖైరతాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ మన్నె గోవర్ధన్ రెడ్డి మరియు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే బల్కా సుమన్ తో కలిసి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇటీవల లిక్కర్ స్కాంకు సంబంధించిన వార్తలు ప్రచారం చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేలా పలు ఛానల్స్ కథనాలను ప్రసారం చేశాయని అన్నారు. మీడియా ఎలాంటి నిర్ధారణ లేకుండా అసత్యాలతో కూడిన వార్త కథనాలను ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఇకనైనా మీడియా నిర్ధారణ చేసుకొని వార్త కథనాలు ప్రసారం చేయాలని విజ్ఞప్తి చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు ఖైరతాబాద్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ మన్నె గోవర్ధన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో వారితోపాటు బి ఆర్ ఎస్ నాయకులు విప్లవ్ కుమార్,, గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదతరులు పాల్గొన్నారు.

## పర్సనల్ యాక్సిడెంట్ 360 షీల్డ్ పాలసీని ప్రకటించిన రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్

హైదరాబాద్, మేజర్న్యూస్: ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఒకటైన రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ తన తాజా ఉత్పత్తి, వ్యక్తులు, కుటుంబాలకు అసమానమైన రక్షణను అందించుటకు రూపొందించబడిన ఒక వ్యక్తిగత యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ, రిలయన్స్ పర్సనల్ యాక్సిడెంట్ 360 షీల్డ్ను ప్రకటించింది. ఈ ప్రత్యేక రక్షణ కవర్ కేవలం వ్యక్తిగత ప్రమాదాల ప్రభావం నుండే కాకుండా, ఒక ప్రమాద ఆనంతర షాక్గా ఉత్పన్నమయ్యే ప్రభావం నుండి కూడా రక్షిస్తుంది. ఈ పాలసీ భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా అన్ని గణనీయ అంశాల్లో 360 డిగ్రీల రక్షణను అందించుట లక్ష్యంగా రూపొందించబడింది. ఈ ప్రత్యేక పాలసీ సంప్రదాయక ప్రమాదవశాత్తు కలిగే వైకల్యం, డెత్ కవరేజ్, అనంతర ప్రమాదాలు, సంబంధిత ఖర్చులను ప్రస్తావించడం కంటే ఎక్కువగా అందిస్తుంది. హాస్పిటలైజేషన్ ఖర్చుల నుండి అవుట్ పేషెంట్ ఖర్చుల వరకు, ఇల్లు, వాహనం, విద్యా రుణం వంటి వ్యక్తిగత, ఆర్థిక బాధ్యతల నుండి న్యాయ సహాయము కొరకు ఏర్పాటు చేసుకోవడం వరకు మరెన్నో కవర్ చేయడం వరకు ఈ పాలసీ ఇన్సూర్డ్ వారి కుటుంబానికి అవసర సమయంలో సంపూర్ణ సహకారాన్ని అందిస్తుంది. వివిధ ప్రమాద సంబంధిత ఆకస్మిక పరిస్థితులకు ఆల్ ఇన్ వన్ కవరేజ్ ఉండేలాగా ఈ సమగ్రమైన పాలసీ నిర్ధారిస్తుంది. అదనంగా ఇందులో విస్తృతమైన రక్షణను అందించుటకు ప్రయోజనాలను, నష్టపరిహార లక్షణాలను కలిసి ఉంటాయని రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ సీఈఓ రాకేష్జైన్ పేర్కొన్నారు.

# సమస్యలపై వాడి వేడిగా జిన్నారం మండల సభ




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్తు కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఎంపీపీ రవీందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. సభ ప్రారంభం కాగానే సభ్యులు పలు సమస్యలపై వాడి వేడిగా చర్చించారు. శివనగర్ గ్రామంలో జరుగుతున్న మట్టి మాఫియా పై ఎంపీటీసీ సంతోషి సభలో ప్రస్తావించారు. ప్రభుత్వ భూములలో మట్టి తవ్వకాలను జరుపుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు జంగంపేట ఎంపీటీసీ వెంకటేశ గౌడ్ సభ దృష్టికి తీసుకువచ్చి నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. జిన్నారం మండల కేంద్రంలోని బాధిత రైతులకు వెంటనే భూములను ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక దర్గా కాలనీలో వృద్ధుల కోసం బస్తీ దవఖాన ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ లావణ్య సురేష్ సభలో కోరారు. విద్యుత్ సమస్యలపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారమయ్యేలా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. మండల అభివృద్ధిలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అప్పుడే మండల అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రామాయంపేట మహంకాళి దేవస్థానం ఆలయ ఈఓగా రవికుమార్ శర్మ



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మహంకాళీ దేవస్థానం ఆలయ కార్యనిర్వాణాధికారిగా (ఈఓ) గా కందికోట రవికుమార్ శర్మ నియామకమయ్యారు. 2001లో రామయంపేట మహంకాళి దేవస్థానం ఆలయ మేనేజర్ గా నియామకమైన మోహన్ రెడ్డి, ఆ తర్వాత ఈవో గా చార్జ్ తీసుకున్నారు. గత 23 ఏళ్లుగా రామాయంపేట మహంకాళి దేవస్థానం కు సేవలందించిన ఆయన శుక్రవారం నాడు పదవీ విరమణ పొందారు. సిద్దిపేట పట్టణంలోని శరబేశ్వర ఆలయ ఈవో తో పాటు కోటిలింగాలు, కొండపోచమ్మ దేవాలయాలకు ఈఓగా ఉన్న రవికుమార్ శర్మ రామాయంపేట మహంకాళి దేవస్థానం ఈవోగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ సరాపు పాండురంగ చారి, సిద్దిపేట వీర హనుమాన్ దేవాలయం జూనియర్ అసిస్టెంట్ చంద్ర ప్రకాష్, ఆలయ పూజారి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన ఎంపీడీవో



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ దూల్మిట్ట గ్రామాలలోని పాఠశాలలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఎంపీడీవో రామ్మోహన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని లింగాపూర్ దూల్మిట్ట గ్రామాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించడం జరిగింది అన్నారు. పనులలో నిర్లక్ష్యం వహించకుండా నాలుగు రోజుల లోపు పూర్తి స్థాయిలో పనులను పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మోహినుద్దీన్, పి ఆర్ ఏ ఈ వినయ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజు, హెడ్మాస్టర్ లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రిని కలిసిన బొల్లారం కాంగ్రెస్ నాయకులు

## ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వి.చంద్ర రెడ్డి, బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి, పి.లక్ష్మా రెడ్డి శుక్రవారం నగరంలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని స్థానిక మున్సిపల్ నాయకులు ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీలోని సమస్యలపై మంత్రికి వివరించారు.

# యతేచగా అక్రమ ఇసుక రవాణా




మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని వివిధ గ్రామాలలో గల ప్రధాన వాగుల నుండి అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. రాత్రింబవళ్లు తేడా లేకుండా పట్టపగలే ఇసుకను తరలిస్తూ ఇసుక సూరులు మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. పట్టపగలే గ్రామాల నుండి దూల్మిట్ట మండలమే కాకుండా ఇతర మండలాలకు ఇసుకను తరలిస్తున్నారు. వాగుల నుండి ఇసుక తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరుబావులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టపగలే ఇసుకను రవాణా చేస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారు. రాత్రింబవళ్లు తేడా లేకుండా ఇసుక రవాణా చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడంతో వివిధ గ్రామాల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే అక్రమ ఇసుక రవాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కూటిగల్‌లో పెద్దమ్మ పండుగ ప్రారంభం



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని కూటిగల్ లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ పండుగ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం మహిళలు జల కడవలతో డప్పు చప్పులతో ఊరేగింపుగా వెళ్లి దేవతామూర్తులకు జలాభిషేకం చేశారు. మధ్యాహ్నం ఒకటి గంటలకు పుట్టకు ధని పోయుట, రాత్రి పుట్ట బంగారం తీసుకువచ్చి గటప్ కుండను ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం రాత్రి మైలపోలు మైలలు తీయుట తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు సంఘం సభ్యులు ముదిరాజ్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మక్త లక్ష్మాపూర్‌లో హోరాహోరిగా కుస్తీ పోటీలు

పెద్దశంకరపేట్. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ లో మాణిక్ ప్రభు జాతర పురస్కరించుకొని శుక్రవారం కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు.. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాల మల్ల యోధులతోపాటు పరిసర మండల గ్రామాల ప్రజలు ఈ పోటీల్లో పాల్గొన్నారు.. ఈ కుస్తీ పోటీలను తిలకించడానికి పేట మండలం తో పాటు పరిసర గ్రామాల ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.. మాణిక్ ప్రభు దేవాలయంలో ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు... ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బోయిన కవిత రమేష్ మాజీ సర్పంచ్ ఎండి సర్దార్ మాజీ ఎంపీటీసీ ఆకుల స్వప్న శ్రీనివాస్ తాజా మాజీ ఉపసర్పంచ్ కురుమ పోశయ్య తదితరులు పాల్గొన్నారు

# బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

బడి బాట కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు పంచాయతీ కార్యదర్శులు భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి.
ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పగడ్బందీగా చర్యలు.
ప్రతి విద్యార్థి బడి బయట ఉండదు : బడిబాట పట్టాలి.
కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన.
విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుంది.
పంచాయతీ సెక్రటరీలు, మండల అభివృద్ధి అధికారులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయికి చేరుకున్నారు.
వచ్చేనెల 03 తేదీ నుండి 19 తేదీ వరకు పండగ వాతావరణం లో బడిబాట కార్యక్రమం నిర్వహణ.

## – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల సమన్వయం చాలా అవసరం అని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ హాలులో జిల్లాలోని మండల అభివృద్ధి అధికారులు పంచాయితీ సెక్రటరీలతో బడిబాట కార్యక్రమం పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి మౌలిక వసతులు కల్పించి విద్యార్థిని విద్యార్థులు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నదని దానికి అనుగుణంగా మనం పని చేయాలని చెప్పారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి వారి గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా చేపడుతున్న మౌలిక వసతులను పరిశీలన చేసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలకు త్రాగునీరు ఎలక్ట్రిసిటీ పెయింటింగ్ మరుగుదొడ్ల మరమ్మతులు, మైనర్ రిపేర్లు, బాలికల పాఠశాలలో నూతన టాయిలెట్స్ నిర్మించడం జరుగుతుందన్నారు బడిబాట కార్యక్రమంలో ముఖ్యంగా 05 సంవత్సరాల పైబడిన పిల్లలను పాఠశాలలో జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వీటన్నిటికీ ప్రణాళికల రూపొందించి క్షేత్రస్థాయిలో అమలుపరచాలని జిల్లా స్థాయి కమిటీ మండల స్థాయి గ్రామస్థాయి కమిటీల ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి బడి బయట ఉండడానికి వీలులేదని ప్రభుత్వ పాఠశాలలో వారిని జాయిన్ చేయించాలని చెప్పారు. అవకాశాలు అందిపుచ్చుకున్న వాళ్ళు ప్రతిభావంతులుగా విద్యాభ్యాసం కొనసాగించి భావి భారత పౌరులుగా సమాజంలో పేరందుతారని వీరందరికీ ప్రోత్సాహం అందించడానికి మనం విశేష కృషి చేయాలని చెప్పారు వివో లతో మీటింగ్, హౌస్ టు హౌస్ సర్వే గ్రామ సభలు నిర్వహించడం పాఠశాలల వారీగా ప్రణాళిక రూపొందించడం రోజువారిగా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పదనాన్ని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటింట ప్రచారంలో భాగంగా వివరించి విద్యార్థుల నమోదు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు అవగాహన కార్యక్రమాలు దశలవారీగా అమలు చేయాలన్నారు. బడిబాట ఇంటింట సర్వేలో భాగంగా పదవ తరగతి పూర్తి చేసుకున్న పిల్లలపై దృష్టి సారించాలని వెంటనే వారిని ఇంటర్మీడియట్ లో జాయిన్ చేయించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా ఉన్నత విద్యను అభ్యసించకపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మిగిలిపోతుందని విద్య యొక్క గొప్పతనాన్ని వివరించాలన్నారు పదవ తరగతి పూర్తి చేయగానే ఆడపిల్లలకు తల్లిదండ్రులు అవగాహన లేక బాల్య వివాహాలు చేస్తారని వీటన్నింటినీ అరికట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బడి బాటతో పాటు రానున్న వర్షాకాలంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వలన వచ్చే వ్యాధులు గురించి మలేరియా డెంగ్యూ విష జ్వరాల నుంచి ప్రజలను కాపాడేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో జిఇ సీఈఓ ఎల్లయ్య,జిల్లా విద్యాధికారి రాధాకిషన్ , జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,సుదర్శన మూర్తి,ఓఇ లు, పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

## –జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తనిఖీల్లో భాగంగా టేక్మాల్ మండలంలోని సాలోజిపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ పాఠశాలలో జరుగుతున్న సంప్ నిర్మాణం మరియు ఎలక్ట్రిసిటీ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. మా ఆదర్శ పాఠశాలలకు రెండో విడత అడ్వాన్సుగాను మరొక 25% నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇప్పటి వరకు మొత్తం 50% నిధులువిడుదల చేశామని వీటిని వినియోగించుకుని అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పనులను జూన్ 5 వ తారీఖు లోగా పూర్తి చేయాలని డి ఏఈ లను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమంలో గ్రామంలోని బడి మానివేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ , సెక్టోరియల్ ఆఫీసర్ సుదర్శన్ మూర్తి, మండల విద్యాధికారి నీలకంఠం , బుచ్చయ్య నాయక్ , డి ఈ పంచాయతీరాజ్ శ్రీనివాస్ ఏ ఈ గోపాల్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు

ఎరువులు, జిల్లాలో అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, జిల్లాలో అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం టేక్మాల్ మండలం కేంద్రంలో 69.60 క్వింటాళ్ల జిలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం ఈసారి గత సంవత్సరం కంటే పది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించనున్నాయని అందువల్ల గతం కంటే పది రోజుల ముందుగానే వర్షాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. రైతులు సాగుకు సమాయత్తం అవుతున్న దృష్ట్యా విత్తనాలు కొరత లేదని సమృద్ధిగా ఉన్నాయన్నారు. ఖరీఫ్ సీజన్ సాగులో జిల్లాలో వరి 3,73,509 ఎకరాలలో పంటలు సాగు అవుతాయిని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు..దీనిలో ముఖ్యంగా వరిపంట 327113, ప్రత్తి 40619 ఎకరాలు, మొక్కజొన్న 2820 ఎకరాలు, కంది 1125 ఎకరాలు మరియు ఇతర పంటలు 1832 ఎకరాలు సాగుకు ప్రణాళికలు వేయడం జరిగిందని అన్నారు. ఈ మేరకు ప్రస్తుతం 32088 ప్యాకెట్ల పత్తి విత్తనాలు డీలర్ల దుకాణాలలో అందుబాటులో ఉన్నావని తెలిపారు .ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, తమ దుకాణంలోని స్టాక్ వివరాలు బోర్డు పై ప్రదర్శించాలని, వాటి వివరాలు ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మవద్దని పేర్కొన్నారు.ప్రతి అమ్మకానికి సంబంధించి రసీదు రైతులకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.రైతులు కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు.నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తునట్టు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు.పోలీసులు, వ్యవసాయ అధికారులు, దుకాణాల డీలర్లు కలిసి వీటిని అరికట్టాలని సూచించారు.నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పచ్చిరొట్ట విత్తనాలు నాటుటకు జూన్ రెండవవారం వరకు సమయం ఉన్నదని రైతులు గుర్తించాలన్నారు.పచ్చిరొట్ట పంటలు మెదక్ జిల్లాలో 6400 క్వింటాల్ అవసరం అవుతాయని ప్రణాళిక వేసుకోవడం జరిగిందని. దీనికి గాను ఇప్పటి వరకు 4787 క్వింటాళ్లు పచ్చి రొట్ట విత్తనాలు రైతులకు అందించడంజరిగిందన్నారు.మిగిలిన 1613 క్వింటాళ్ల విత్తనం కూడా వారం రోజులలో రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కావున రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ సరిపడా విత్తనాలను అంద చేయుటకు చర్యలు చేపట్టామని తెలిపారు. రైతులు రై ఎవరు అధైర్య పడవద్దని పచ్చిరొట్ట పంటలు వేసుకోవడానికి ఇంకా సమయం మిగిలి ఉందని భూమిలో సరైన తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలని రైతులకు సూచించారు, పచ్చి రొట్ట విత్తనాలు తీసుకున్న రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించడం జరిగింది.వచ్చే పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సందాలకులు రాంప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారి స్వప్న మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.



# కోరమ్ లేక మాడ్గుల మండల సర్వసభ్యసమావేశం వాయిదా





మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 31): మాడ్గుల మండల సర్వసభ్యసమావేశం కోరమ్ లేక వాయిదా పడింది. ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఉదయం 10-30 గంటలకు ప్రారంభం కావాల్సిన సర్వసభ్య సమావేశానికి ఇంచార్జ్ ఎంపిడిఓ సరస్వతి, వివిధ శాఖల అధికారులు హాజరుకాగా 11-20గంటలకు ఎంపిపి పద్మారెడ్డితో పాటు వైస్ ఎంపిపి శంకర్‌నాయక్, కలకొండ, సుద్దపల్లి ఎంపిటిసిలు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, గ్యార వెంకటయ్యలు మాత్రమే సమావేశ హాల్‌కు చేరుకున్నారు. దీంతో మండలంలోని 14మంది ఎంపిటిసిలకు గాను కేవలం నలుగురు మాత్రమే హాజరుకావడంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపిపి పద్మారెడ్డి ప్రకటించారు. కాగా సమావేశాన్ని వాయిదా వేసిన అనంతరం మాడ్గుల ఎంపిటిసిలు కొత్త పాండుగౌడ్, పులికంటి లక్ష్మి, నాగిల్ల ఎంపిటిసి పాలకూర్ల నారమ్మలతో పాటు మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డిలు మండల పరిషత్‌కు చేరుకున్నారు. వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో సంప్రదించి జూన్ 15 నుండి 20వ తేది లోగా ఏర్పాటుచేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపిపి పద్మారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులైన మండల పశువైద్యాధికారి డాక్టర్ గ్యార శేఖర్, ఎంపిఓ వేజన్న, పీఆర్ ఏఈఈ సూర్యవంశీ,ఇంచార్జ్ ఎంఇఓ సర్దార్‌నాయక్, ఏఇఓ రాధమ్మ, భగీరథ ఏఈఈ సాయిధీరజ్, ఏపిఓ నర్సింగ్, ఏపిఎం నర్సింహ్మ, మాడ్గుల పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్, ఇర్విన్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఘురాంనాయక్, వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు బాణావత్ తిరుపతి, జంగయ్య, అల్లాజీ, శివకుమార్, రవికుమార్‌రెడ్డి, చోటు, గోపాల్, మహేష్, శేఖర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను గర్భవతి చేసిన వ్యక్తి అరెస్టు


నింధితుడు సుదర్శన్

చేవెళ్ల,మేజర్‌న్యూస్(మే 31) :ఓ మైనర్ బాలికను గర్భవతి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ లక్ష్మారెడ్డి తెలిపారు. చేవెళ్ల గ్రామానికి చెందిన కొజ్జంకి సుదర్శన్(35) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. 10వ తరగతి చదువుతున్న మైనర్ బాలికతో పరిచయం ఏర్పడింది. ఆ మైనర్ బాలికను పాఠశాల వద్ద పలుమార్లు దింపేవాడు. బాలికను పలమార్లు శారీరకంగా వాడుకున్నాడు. ఆ బాలిక గర్భం దాల్చడంతో విషయం బయటకు వచ్చింది.బాలిక ఫిర్యాదు మేరకు సుదర్శన్‌పై రేప్ కేసు, ఫోక్సో చట్టం కింద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. నింధితున్ని సెల్‌ఫోన్, కారు సీజ్ చేసినట్లు తెలిపారు.

# విత్తనాల కొనుగోలులో రశీదులు పొందాలి

**-ఫర్టిలైజర్ దుకాణాల్లో టాస్కఫోర్స్ తనిఖీలు**



చేవెళ్ల,మేజర్‌న్యూస్(మే 31) :లైసెన్స్ ఉన్న డీలర్ల దుకాణాల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలను మండల టాస్కఫోర్స్ టీంలో భాగంగా మండల వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఫర్టిలైజర్ దుకాణంలోని పత్తి విత్తనాల నిల్వలు స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాలను పరిశీలించారు. రైతులు లూజు విత్తనాలను కొనుగోలు చేయొద్దని, లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రశీదును తప్పనిసరిగా పొందాలని, ఆ రశీదులు పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపర్చాలన్నారు. ఈరర్యాక్రమంలో మండల వ్యవసాయ అధికారి తులసి, ఎస్సై వీరబ్రహ్మం, ఆర్‌ఐ రాజేష్ తదితరులు ఉన్నారు.

# ఏసిబికి చిక్కిన గండిపేట సర్వేయర్, ఇరిగేషన్ అధికారులు



మణికొండ, మేజర్ న్యూస్ (మే 31): లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రైడ్‌చేసి అరెస్టు చేశారు. మణికొండ మున్సిపల్‌లోని వెంకటేశ్వర కాలనీలో ఉపేందర్‌రెడ్డి అనే బిల్డర్ పిర్యాదు మేరకు ఎసిబి అధికారులు ఇరిగేషన్ అధికారులపై కన్నేసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే బిల్డర్ ఉపేందర్‌రెడ్డి నాలా క్లియరెన్స్ సర్టిఫికేట్ కోసం సంప్రదించగా 2,50000లు ఎన్ ఓసి కోసం అడుగగా ఎసిబి అధికారులకు సంప్రదించడంతో అధికారులు దాడి చేసి ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్ కె.బన్సిలాల్, అసిస్టెంట్ ఇంజనీర్ కె.కార్తీక్, ఏఈ. హెచ్ నికేష్‌కుమార్, సర్వేయర్ గణేష్ ముందే 1లక్ష50వేలు అడ్వాన్స్ తీసుకొని మిగతా 1లక్ష లంచం తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎసిబి అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచాలకు ఎగబడితే ఎసిబి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కి కాల్ చేసి సంప్రదించాలని అన్నారు.

# పోల్కంపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంపీపీ కృపేష్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 31): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పోల్కంపల్లి, ముకునూరు లోని ప్రభుత్వ పాఠశాలలను ఎంపీపీ కృపేశ్ అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఒక్కో గ్రామానికి ఒక లక్ష రూపాయల చొప్పున 17 గ్రామాలకు గాను 17 లక్షల రూపాయలు మంజూరు చేయించామని అన్నారు. అందుకుగాను ప్రస్తుత వ్యవస్థలో విద్య ముఖ్యమైనదనీ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు తప్పనిసరిగా ఉండే విధంగా కరెంటు, మంచినీటి, కంప్యూటర్, వీడియో ప్రొజెక్టర్లు విద్యార్థులకు కల్పించే విధంగా చూడాలని అన్నారు. కనీస వసతులు ఉంటేనే విద్యార్థులకు, తమ తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం గౌరవం కలుగుతుందని అన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్లు వీడి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలపై మొగ్గు చూపే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యాపరంగా పాఠశాలలకు గాను, విద్యార్థులకు గాను, సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇంచార్జ్ క్రాంతి కిరణ్, ఎంఈఓ వెంకట రామ్ రెడ్డి, ఏఈ ఇంద్రసేనారెడ్డి, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీటీసీ జ్యోతి భాస్కర్ రెడ్డి, ప్రేమ్, జంగయ్య లు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**- నకిలీ విత్తనాలమ్మితే చట్టపరమైన చర్యలు - వ్యవసాయ అధికారి సందీప్ కుమార్**



యాచారం మేజర్ న్యూస్ (మే 31) రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్, తనిఖీ నిర్వహించారు. శుక్రవారం మండలం పరిధిలోని మాల్, మల్కిజ్ గూడ, గ్రామాలలో నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ షాపులను ఎస్ఐ వెంకటనారాయణ,తో కలిసి విత్తన నిల్వలను,రైతులకు అమ్మిన రశీదులను, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ప్రభుత్వ గుర్తింపు పొందిన షాపులలోనే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామకృష్ణ, మురళీకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీ నూతన చైర్మెన్‌గా మైలారం నాగపూర్ణ, వైస్ చైర్మెన్‌లుగా విజయబాబులు ఎన్నిక





గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 31) : నార్సింగి మున్సిపాలిటీ నూతన చైర్మెన్, వైస్ చైర్మెన్‌ల ఎన్నిక ప్రక్రియ శుక్రవారం నిర్వహించడంతో ఉత్కంఠకు తెరపడినట్లు అయ్యింది. మున్సిపల్ చైర్మెన్‌గా మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్‌గా విజయబాబులు ఎన్నికయ్యారు. గత మున్సిపల్ చైర్మెన్‌గా పని చేసిన రేఖాయాదగిరి, వైస్ చైర్మెన్ వెంకటేష్ యాదవ్‌లు అవిశ్వాస తీర్మానంతో పదవులను కోల్పోయారు. ఖాళీ అయిన చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులను ఎన్నిక ను పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్‌ల సమక్షంలో శుక్రవారం ఎన్నుకున్నారు. గత అవిశ్వాస తీర్మానంలో మొత్తం 18 మంది కౌన్సిలర్లకు గాను 14 కౌన్సిలర్లు మద్దతు ప్రకటించారు. నలుగురు కౌన్సిలర్లు ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. దీంతో మైలారం నాగపూర్ణ చైర్మెన్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్‌లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 31) : మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన ఎం ఏ వాహెద్. 62 సంవత్సరాల గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం మృతి చెందారు. వాహెద్ మృతి విషయం కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ రాములు, ఎనే డ్ల రాజేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ అద్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించి ఆయన బాదిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యుల లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తి వెంకటేష్. బండల రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎన్నడ్ల సుధాకర్ రెడ్డి, శ్రీ రామ్, కృష్ణయ్య, చాకలి అంజయ్య, నాగుల శ్రీనివాస్, మహేందర్, యాదయ్య, కరుణాకర్ రెడ్డి, ఎండి రఫీక్, సుల్తాన్ అలీ, ముంతాజ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఊసెత్తని బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత లేదు

### కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌంటి విక్రమ్ యాదవ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అధికారంలో ఉండగా ఉద్య మకారులను, తెలంగాణ గీతాన్ని అవమానించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నేడు వారికి దక్కుతున్న గుర్తింవును తట్టుకోలేనీ కేసీఆర్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాకులు చవాకులు పెలడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ర్డినేటర్ గౌంటి విక్రమ్ యాదవ్ ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ అధికారిక చిహ్నంలో రాచరిక పోకడలను అవలంబించి, అన్నం పెట్టే రైతన్నలను.. తెలంగాణ తొలి,మలి ఉద్యమకారుల జాడ లేకుండా చిహ్నాన్ని తయారుచేసి పది సంవత్సరాలు తెలంగాణలో చిందులేసిన బీఆర్ఎస్ కి కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం బుద్ధి చెబుతుందని చెప్పారు. అమాయక ప్రజలను రెచ్చగొడుతూ , తెలంగాణ ఉద్యమం తానే చేసామని ఇన్ని రోజులు చెప్పుకుంటూ పబ్బం గడిపిన కేసీఆర్ కు, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన చిహ్నం మార్పుతో ఉద్యమకారులకు దక్కుతున్న ప్రాధాన్యాన్ని కేసీఆర్ కుటుంబం చూసి తట్టుకోలేక పోతుందని ఆవేదన చెందారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం వస్తుందంటూ... విద్యార్థులు, యువకులను రెచ్చగొట్టి వారి మరణానికి కారణమై న కెసిఆర్, 10 సంవత్సరాలు అధికారాన్ని అనుభవించి ఉద్యోగాల ఊసు లేకుండా ఎంతో మంది యువకుల ప్రాణాలు తీశారన్నారు. అటువంటి కెసిఆర్ తో జతకట్టి పదేండ్లుగా నడిచిన బిజెపి, నేడు తెలంగాణ తల్లి సోనియమ్మను రాష్ట్రానికి రావద్దని ఇద్దరు ఒకటిగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని తెలిపారు. రాయలసీమ వెళ్లి రొయ్యల వులుసు తిని, తెలంగాణ నీళ్లను మహారాష్ట్రకు ఇస్తానని, తెలంగాణలోని కాంట్రాక్టులన్నీ ఆంధ్రా వాళ్లకు అప్పగించి.. కమిషన్లు తిన్న కేసీఆర్, ఆస్కార్ అవార్డు గ్రహీత అయిన కీరవాణి తోటి తెలంగాణ గీతానికి సంగీతం సమకూర్చితే ఆంధ్ర వాడు అని అనడం గురిగింజ సామెతను గుర్తు చేస్తుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలను ప్రగతి భవన్, సెక్రటేరియట్ గేటును తాకనివ్వని కేసిఆర్ కు.. దొరల ఆనవాళ్లను కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తున్న రేవంత్ రెడ్డి పాలనపై గొంతు చించుకోవడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని వెల్లడించారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న తెలంగాణ దేవత సోనియమ్మ కు తెలంగాణ ప్రజలగా తామంతా స్వాగతం పలుకుతామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ర్డినేటర్ గౌంటి విక్రమ్ యాదవ్ స్పష్టం చేశారు.


# 9.3 నిమిషాల్లో 104 చెక్మేట్లతో ప్రపంచ రికార్డును సాధించిన ఐదేళ్ల చెస్ ప్రాడిజీ ఇషానీ చక్కిలం





హైదరాబాద్ మేజర్ న్యూస్ : స్థానిక మై హోమ్ అబ్రా అపార్ట్మెంట్స్లో 5 ఏళ్ల చెస్ ప్రాడిజీ ఇషాని చక్కిలం కేవలం 9.23 నిమిషాల్లో 104 చెక్మేట్-ఇన్-వన్-మూవ్ పజిల్స్ను పరిష్కరించడంతో చెస్ ప్రపంచం ఒక అసాధారణ సంఘటనను నమోదు చేసింది . దీనిని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ అధికారికంగా గుర్తించవలసి ఉంది. సి.వి. సుబ్రమణ్యం తన మనవరాలు ఈ ఘనతను సాధించినందుకు సంతోషం వ్యక్తం చేశారు మరియు ఈ సంఘటన ఇతర పిల్లలలో చెస్ పట్ల ఆసక్తిని రేకెత్తించాలని ఆశిస్తున్నాను అని అన్నారు. ఇషాని, రాయ్ చెస్ అకాడమీకి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థిని, అసాధారణమైన నైపుణ్యం మరియు దృఢ సంకల్పాన్ని ప్రదర్శించారు, తన వ్యూహాత్మక చతురత మరియు అంకితభావంతో తన గురువులను ఆకట్టుకుంది. ఆమె తల్లిదండ్రులు, శ్రీకాంత్ , శ్రావ్య చక్కిలం, ఇషానికి తార్కిక ఆలోచనపై సహజంగా మొగ్గు చూపుతున్నట్లు గుర్తించినప్పుడు వారు చెస్ను ఆమెకు పరిచయం చేసినట్లు చెప్పారు .ఈ పోటీకి తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మరియు బ్రిటిష్ డిప్యూటీ హై-కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ కూడా విచ్చేశారు మరియు యువ ప్రతిభను పెంపొందించడం మరియు పిల్లలలో చెస్ను ప్రోత్సహించడంలో రాయ్ చెస్ అకాడమీ యొక్క నిబద్ధతను అభినందించారు.కార్యక్రమంలో చెస్ క్రీడాకారులు, కోచ్లు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో వేడుకగా జరిగిన ది టెక్ ఫీనిక్స్: సత్యంస్ 100 డేస్ టర్నరౌండ్' తెలుగు అనువాద పుస్తకావిష్కరణ




హైదరాబాద్, మేజర్ న్యూస్: టి .ఎన్ . మనోహరన్, వి. పట్టాభి రామ్ రచించిన ది టెక్ ఫీనిక్స్: సత్యం'స్ 100 డేస్ టర్నరౌండ్ యొక్క తెలుగు అనువాద సంచికను ఈ రోజు హైదరాబాద్లోని టెక్ మహీంద్రా లెర్నింగ్ వరల్డ్లో వేడుకగా జరిగిన ఒక కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు మరియు మాజీ సెంట్రల్ విజిలెన్స్ కమీషనర్ , సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ మాజీ ఛైర్మన్ కెవి చౌదరి పాల్గొన్నారు.ఈ పుస్తకంను ఆర్బిఐ యొక్క స్టాండింగ్ ఎక్స్టర్నల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు టి ఎన్ మనోహరన్ మరియు ప్రఖ్యాత పబ్లిక్ స్పీకర్ , ఎడ్యుకేటర్ వి. పట్టాభి రామ్ సంయుక్తంగా రచించారు. భారతదేశం యొక్క అత్యంత ముఖ్యమైన ఐటి విజయ గాథలలో ఒకదానిని ఆసక్తిగా వివరించారు. ఇది నాయకత్వం మరియు స్థిరత్వం యొక్క పరివర్తన శక్తిని వెల్లడిస్తుంది.పుస్తకం గురించి రచయిత టి.ఎన్. మనోహరన్ మాట్లాడుతూ, ది టెక్ ఫీనిక్స్: సత్యం' స్ 100 డేస్ టర్నరౌండ్' తెలుగు ఎడిషన్ను విడుదల చేయబోతున్నట్లు వెల్లడించటానికి నేను సంతోషిస్తున్నాను. ఈ పుస్తకం భారతదేశ ఐటి చరిత్రలో ఒక కీలక ఘట్టాన్ని వెల్లడిస్తుంది. సంక్షోభాన్ని విజయంగా మార్చిన స్థిరత్వం , నాయకత్వాన్ని ప్రదర్శిస్తుంది. ఈ కథను తెలుగులోకి అనువదించడం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది, ఎందుకంటే ఈ ప్రభావవంతమైన కథనాన్ని తమ మాతృభాషలో చదివే అవకాశం పొందడం వల్ల వారు మరింతగా స్ఫూర్తిని పొందగలరు అని అన్నారు.

# ప్రజా సమస్యలపై హైదరాబాద్ కలక్టర్‌ను కలిసిన కార్పొరేటర్ పి. విజయా రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఎర్ర మంజిల్ కాలనీ లో గల రామకృష్ణ నగర్ పక్కన జరుగుతున్నటువంటి నిమ్స్ ఎక్స్టెన్షన్ పనుల వల్ల రామకృష్ణ నగర్ బస్తీకి మంచినీరు శివరేజీ మరియు రోడ్డు ఇతర వాటికి ఇబ్బందులు కలుగుతున్నాయని, ఈ విషయంలో స్థానికులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకోవాలని రామకృష్ణ నగర్ బస్తీ వాసులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు ఇన్చార్జి ఖైరతాబాద్ నియోజకవర్గం) కి దృష్టి కి తెచ్చారు. దీంతో ఆమె స్థానికుల తో కలిసి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యలు గురించి వాటికి అవసరమైన పరిష్కారం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్ అండ్ బి, వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి, ఎలక్ట్రికల్ మరియు ఇతర విభాగాల అధికారులు రామకృష్ణ నగర్ పరిసర ప్రాంతాలను టిపిసిసి ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి గారితో కలిసి పరిశీలించారు. రామకృష్ణ నగర్ బస్తికి ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని అధికారులు హామీ నీ ఇచ్చినట్లు విజయా రెడ్డి మీడియా ప్రతినిధుల కు తెలిపారు.కార్యక్రమం లో స్థానిక నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా హజ్రత్ ఖాజా బందనవాజ్ ఉర్సు ఉత్సావాలు





హైదరాబాద్, మేజర్ న్యూస్ : వుల్కల్ మండల పరిధిలోని సింగూర్ గ్రామంలో శుక్రవారం 85వ ఉర్సు ఉత్సవాలను దర్గా పీఠాధిపతి మహ్మద్ అబిద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సహేబ్ ఘనంగా నిర్వహించినారు.గత 85 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు కుల మతాలకు అతీతంగా వేలాది మంది ప్రజలు పాల్గొంటున్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దర్గాను రంగురంగుల దీపాలతో అందంగా అలంకరించారు. ఎంతో పవిత్రత కల్గిన గంధం, చాదర్ ఇంటి నుండి తీసుకొని దర్గాలోకి తీసికెళ్లి కీలక ఘట్టాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు.నేడు ఉదయం కబడ్డీ , వాలీబాల్ పోటీలు నిర్వహిస్తారు. సాయంత్రం నాతే మై ఫీల్ సమ ఉంటుదన్నారు. రాత్ర అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ముఖ్య అతిథులు అన్నసాగర్ పీఠాధిపతి హజ్రత్ సుఫీ షా మహ్మద్ ఖలీల్ హుస్సేన్ ఉర్ఫ్ జహీద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ పాల్గొంటారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జూన్ 1న హనుమాన్ జయంతి మహోత్సవం

★ తిరుమల తిరుపతి దేవస్థానము, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానములు ,హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో హనుమజ్జయంతి సందర్భంగా హనుమాన్ జయంతి మహోత్సవము జూన్ 1వ తేదీన నిర్వహించడం జరుగుతుందని సహాయ కార్య నిర్వహణ అధికారి చతుర్వేదిల సత్యనారాయణ వెల్లడించారు.హనుమజ్జయంతి పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా శ్రీ శుభనంద ముక్తేశ్వర స్వామి దేవాలయం, బావునగర్ చింతల్ కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, అభయాంజనేయ స్వామి దేవాలయం, ఎన్టీఆర్ నగర్, ఎల్బీనగర్ హైదరాబాదు నందు, శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయం ,అగ్రికల్చర్ కాలనీ హస్తినాపురం, హయత్ నగర్ మండలం రంగారెడ్డి జిల్లా, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంవికారాబాద్ నందుశ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, స్వామివారికి ఆకు పూజ, హనుమాన్ చాలీసా పారాయణము, హనుమజ్జయంతి విశిష్టత ప్రవచనములు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా టీటీడీ బాలాజీ భవన్ హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యాలయంలో గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది. గోడపత్రిక ఆవిష్కరణ లో తిరుమల తిరుపతి దేవస్థానములు ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి , ప్రోగ్రామ్ అసిస్టెంట్ గూడూరు హరినాథ్, భారత్ వికాస్ పరిషత్ దక్షణ భారత కార్యదర్శి మరియు టీటీడీ ధర్మచార్య నరేంద్ర కృష్ణ, ధర్మ ప్రచార మండలి సభ్యులు సురేందర్ ,టిటిడి కార్యాలయ సిబ్బంది కనకయ్య పాల్గొనడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో ఈ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకి పాత్రులు కావాల్సిందిగా కోరారు.



అభినందనః బాలసాహిత్యసదస్సులో రచయత్రి,కవయిత్రి ,స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్ రమాదేవికులకర్ణిపాల్గొన్నారు. సదస్సునుఏ సమన్వయం చేసారు. రమాదేవిని అతిథులు అభినందించారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# బొజ్జా లక్ష్మణ సేనకు 'కొండపి' పురస్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : దానశీలి బొజ్జా లక్ష్మణ సేనకు డా.కొండపి నాగేశ్వరరావు పురస్కారం ప్రదానం చేసారు. తల్లోజు ఆచారి, వేలు ఆనందాచారి, విశ్వనాధుల పుష్పగిరి లు ఈ కార్యక్రమంలో పాల్గొని బొజ్జాను అభినందించారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఈ అవార్డును ప్రదానం చేసింది.

## క్రమశిక్షణకు, అంకితభావానికి పెట్టింది పేరు గోడవెల్లి సుబ్రహ్మణ్యం (ఏవీఎస్)

### సుబ్రహ్మణ్యం పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం ఏవీఎస్ సుబ్రహ్మణ్యం పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఉద్యోగంలో చేరి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఓడి పై రాజభవన్ హైదరాబాదులో తన అమూల్యమైన సేవలు సుబ్రహ్మణ్యం అందించారని, ఎంతోమంది ఉన్నతాధికారుల మన్నలు పొందిన వ్యక్తిగా గుర్తింపు పొంది తనకు ఇచ్చిన బాధ్యతను క్రమశిక్షణగా నిర్వర్తించారని అన్నారు. సుబ్రహ్మణ్యం కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూలమాలవేసి శాలువాతో సన్మానం చేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

పదవి విరమణ పొందుతున్న సుబ్రహ్మణ్యం దంపతులకు జిల్లా పౌరసంబంధాల అధికారి కే రామచంద్ర రాజు , సిబ్బంది సుబ్రహ్మణ్యం వారి సతీమణి వెంకటేశ్వరి దంపతులకు శాలువా, పూలదండలతో ఘనంగా సత్కరించి ఆయన శేష జీవితం ఆనందంగా గడపాలని అభివర్ణించారు.మెదక్ జిల్లా పౌర సంబంధాల అధికారి రామచందర్ రాజు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ఓ బాబురావు, పబ్లిసిటీ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్, పవన్ సింగ్,ప్రవీణ్ కుమార్, ఆఫీస్ సబార్డినేట్లు సత్యనారాయణ, భూమయ్య, కృష్ణయ్య , వారి కుటుంబ సభ్యులు గుణ శేఖర్,జాహ్నవి ,తదితరులు పాల్గొన్నారు.

## ధూమపానం నిషేధం పై క్షేత్రస్థాయి ఉద్యమం అవసరం..!


### హెల్ప్ ఏజ్.ఇండియా.సోషల్ ప్రొటెక్షన్ అధికారి ఎల్లబోయిన సాంబరాజు.




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; నేటి సమాజంలో పొగాకు వాడటం అనేది ఒక సాధారణ అలవాటుగా మారి యువత చెడు దారిలో ప్రయాణించడానికి తొలిమెట్టుగా ధూమపానం మారిందని హెల్ప్ ఏజ్ ఇండియా ప్రొటెక్షన్ అధికారి ఎల్లబోయిన సాంబరాజు అన్నారు.శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఏషియన్ పెయింట్స్ పరిశ్రమ పటాన్చెరు శాఖ వారి సహకారంతో ఇస్నాపూర్ గ్రామంలో పొగాకు వాడకం,దాని నిరోధకానికి అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్ప్ ఏజ్ ఇండియా సోషల్ ప్రొటెక్షన్ అధికారి ఎల్లబోయిన సాంబరాజు మాట్లాడుతూ శుక్రవారం ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు పొగాకు పరిశ్రమల మార్కెటింగ్ వ్యూహాల నుంచి పిల్లలను రక్షించటం అనే ప్రధాన అంశంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం 2024 ను నిర్వహిస్తుంది అని అన్నారు. యువత చెడు మార్గం పట్టడానికి ప్రధాన పాత్ర పోషించే ఈ పొగాకు వాడకం నుంచి యువతను రక్షించవలసిన అవసరం ఎంతో ఉందని అన్నారు. పిల్లలు,యువత14 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల మధ్యలో పొగాకు పరిశ్రమ మార్కెటింగ్ వ్యూహాలు, ఆ ప్రచార చిత్రాల వల్ల సిగరెట్ తాగటం,పోగాకు వాడటం హీరోయిజంగా పిల్లలు భావిస్తున్నారనీ అన్నారు.అలాగే యువత చెడు స్నేహాల వల్ల చెడు అలవాట్లకి తొందరగా గురవుతున్నారనీ అన్నారు.పొగాకు కంపెనీల తప్పుడు ప్రచారంతో ఆరోగ్యనీ పాడవవదనీ చెప్పి ఈ.సిగరెట్లు,నికోటీన్ ఉత్పత్తులను కొత్త పద్ధతుల్లో ఉత్పత్తి చేస్తూ యువతను ఎక్కువగా ఆకర్షిస్తున్నారని అన్నారు. ఈ పొగాకు ఉత్పత్తులు, సిగరెటు,మద్యం,డ్రగ్స్ ఇవన్నీ పిల్లలు,యుక్త వయస్సు యువకులు తమ ఆరోగ్యాన్ని అనారోగ్యంగా మార్చుకుంటూ అకాల మరణాలకు గురవుతున్నారని అన్నారు.అందరూ అప్రమత్తమై నేటి యువతను రక్షించవలసినటువంటి అవసరం ఎంతో ఉందనీ అన్నారు.మన దేశంలో ప్రతి సంవత్సరం దాదాపు నాలుగు లక్షల మంది ఈ.పొగాకు,జర్దా,కైని, గుట్కా,సిగరెట్,,బీడీ, కాసు,వక్కా,సున్నం,వంటి పొగాకు ఉత్పత్తులు వాడటం వల్ల అర్ధాంతరంగా చనిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు.వృద్ధులు సైతం ఈ పొగాకు ఉత్పత్తుల కు అలవాటు పడటం వల్ల తీవ్రంగా అనారోగ్యాలకి గురవుతున్నారనీ అన్నారు.ప్రభుత్వాలు పొగాకు ఉత్పత్తులను నిషేధించి ప్రజలు ప్రశాంతంగా జీవించే హక్కును కాపాడాలి అని అన్నారు. అనంతరం డాక్టర్ అర్జున్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పొగాకు వాడటం మానకపోతే తీవ్ర అనారోగ్యానికి గురికావాల్సి వస్తుంది అని అన్నారు.దాదాపు 30 రకాల క్యాన్సర్లకు పోగా కారణం అవుతుందినీ పేర్కొన్నారు గుండె సంబంధిత వ్యాధులు,జీర్ణ వ్యవస్థ దెబ్బతింటుందినీ అన్నారు.నోటి క్యాన్సర్లకి, చర్మ క్యాన్సర్లకి,ఊపిరితిత్తుల క్యాన్సర్లకి ఈ పొగాకు కారణం అవుతుందని అన్నారు.పొగాకు ప్రభావం మానవుని ప్రతి అవయవం పైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందినీ అన్నారు.దీంతో ఆయుష దాదాపు 10 సంవత్సరాలు తగ్గే అవకాశం ఉందని అన్నారు.కనుక తక్షణమే పొగాకు వాడటం మానేసి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకుని మంచి ఆహారం తీసుకుంటూ బలమైన రోగనిరోధక శక్తిని పెంపొందించుకుంటే మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుంది అని తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ సిబ్బంది,ఎండి అయాజుద్దీన్,శ్రీకాంత్ పాటిల్,పాల్గొన్నారు. ఇస్నాపూర్ గ్రామ ప్రజలు వడ్ల పండరి,ఎల్లకొండ సత్యనారాయణ రెడ్డి,కంచర్ల యాదమ్మ,పోచీగారి సత్తయ్య,సామల సాయి రెడ్డి,ఎర్రోళ్ల నరసమ్మ, లస్కరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ

### ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఆవుల రాజిరెడ్డి



కొల్చారం, సూర్య మెజర్ న్యూస్ : కొల్చారం మండలం చిన్న గణపురం గ్రామానికి చెందిన ఎరుకల రత్నయ్య గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంలో అతని ఆర్థిక పరిస్థితి బాగా లేనందున ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చందాపురం మధుసూదన్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ నాగయ్య గార్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ద్వారా నర్సాపూర్ ఇన్చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి గారికి తెలపడంతో చికిత్స పొందుతున్న వ్యక్తి టిఆర్ఎస్ పార్టీ నాయకుడైన చికిత్స సమయంలో తన తలుపు తట్టినడంతో పార్టీలకతీతంగా వెంటనే స్పందించి 1,75,000 ఎల్ ఓసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ మరియు చిన్నగన్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నర్సాపూర్ ఏ ఆర్ ఆర్ క్యాంప్ కార్యాలయంలో రత్నయ్య కుమారుడికి ప్రసాద్ కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా రత్నయ్యకుమారుడు మాట్లాడుతూ ఆపద సమయంలో మా పరిస్థితి గమనించి అడిగిన వెంటనే 1,75 వేల రూపాయల ఎల్ఓసిని అందించిన నర్సాపూర్ ఇంచార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి గారికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నగర్పు మాజీ సర్పంచ్ లక్ష్మిపతి. కాంగ్రెస్ పార్టీ నాయకులు మోర శేఖర్ మెదక్ జిల్లానూసి నాయకులు హరీష్ వర్ధన్ దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సర్వసాధారణం

వృత్తిగా కాకుండా సేవా భావంతో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు
అదనపు కలెక్టర్ రమేష్ పదవి విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో

### –జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి అని కానీ తాను చేస్తున్న ఉద్యోగానికే కానీ జీవితానికి కాదని, ప్రతి ఒక్క ఉద్యోగి ఉద్యోగంలో చేరినప్పుడే రిటైర్మెంట్ అనేది తప్పదని ఉద్యోగం చేసినన్ని రోజులు తన విధులు సక్రమంగా నిర్వహించి ప్రజల చేత ,అధికారుల మన్ననలు పొందినప్పుడే తను చేసిన ఉద్యోగానికి సార్ధకత లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మెదక్ పట్టణం లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో శనివారం మే 31 నాడు ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ సన్మాన ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదనపు కలెక్టర్ రమేష్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ టైపిస్ట్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి, ఉన్నత శిఖరాలను అధిరోహించిన గొప్ప వ్యక్తి అన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో సహకరించిన ఉద్యోగులు సంఘాలు రాజకీయ నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బాలస్వామి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అదనపు ఎస్పీ మహేందర్ జిల్లా అధికారులు ఉద్యోగ సంఘాల నాయకులు రాజకీయ సంఘాల నాయకులు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.